# వర

తెల్లవారవచ్చింది రామమూర్తి ఇంకా పడకపైనుంచి లేవ లేదు

రామమూర్తి: "జై పాతాళ భైరవీ!"

దేవి "నరుడా! ఏమి నికోరిక?"

దేవి ప్రత్యక్ష మయినందుకు సంభ్రమంతో రామమూర్తి పొయ్యింటివైపు తిరిగి పెళ్లాన్ని బిగ్గరగా పిలిచాడు

"సరోజా, దేవి ప్రత్యక్ష మయ్యింది, కాస్త త్వరగా పిల్ల వాళ్ళను తీసుకురా" అని కేకవేసి, దేవి వెళ్ళిపోతే ఎట్లాగా! అనే చింతతో దేవి ముఖంచూస్తూ నిల బడిపోయాడు

దేవి నరుడా! ఏమి నీకోరిక?

రామ కాస్త నిదానించు తల్లీ! ఇప్పుడే నా పెళ్లాము, బిడ్డలను పిలి చాను వాళ్ళొచ్చిన తక్షణం, మాకు, ఏ, ఏ కోరికలు కావలెనో, తప్పక కోరుకుంటాము.

దేవి నరుడా! ఏమి ని కోరిక?

రామమూర్తి తన పెళ్ళాము రాకముందే, కోరిక కోరమని దేవి. నిర్బంధిం చు యన్నది, ఎట్లనా? అని చేతులు నులుముకుంటూ నిలబడి పోయాడు

దేవి నరుడా! ఏమి నీకోరిక?

రామ: దేవీ! కాస్త నాపెళ్లాము మీాద కూర్చొని, ఇన్నిరోజులు రావడానికి నిదానమౌతుంది. అది మీారు ఎక్కడుంటిరి, ఏమిచేస్తుం వచ్చేవరకు తమరు, ఈలా కుర్చీ (43-వ పేజీ చూడండి)



"కాస్త నిదానించు తల్లీ! ఇప్పుడేనా పెళ్లాము పిల్లలను పిలిచెను'

దొంగలు వెళ్ళేటప్పుడు కుక్కలు మొరగటం విని, రంగమ్మ బయటకు వచ్చింది. దొంగలు పారిపోవడం చూసింది.

వీధిలో నుంచే "ఏమండోయ్: మన యింటికి కన్నం వేయటానికి వచ్చిన దొంగ లెట్లా పారిపోయారో చూశారా—" అంది రంగమ్మ.

అంతవరకూ బిక్కుబిక్కుమంటూ పడుకొన్న పాలేరు కాస్త ధైర్యం తెచ్చుకొని "అయ్యగారింత క్రితమే దొంగలు రావటం చూశారమ్మా" అన్నాడు.

"నేను చూడలే" దంటూ రంగయ్య బయటకు వచ్చాడు.

అప్పుడు దొంగలొచ్చిన వేళకు సరిగా 'వస్తున్నా'రని రంగయ్య పాడటం, కూర్చొనేసరికి 'కూర్చొన్నారు'అని పాడటం, వెళ్ళేటప్పుడు 'వెడుతున్నా'రని పాడటం, అంతా సవిస్తరంగా చెప్పాడు, పాలేరు.

రంగయ్యగారు ఆశ్చర్యపోయాడు. భార్యకు మభ్యపెట్టుదామనే ఉద్దేశ్యంతో పాడితే, అది దొంగలనుండి రక్షింపబడటానికుపయోగించిందనుకొన్నాడు.

భర్తవాలకాన్ని చూసి, అతనికి భగవంతునిమీద భక్తి పుట్టిగొల్పుదామనే ఉద్దేశ్యముతో—"మీరు గుడికి వెళ్ళి హరికథ వినకపోయినా, ఆ కొంతసేపూ గుళ్లో కూర్చొని వచ్చినందు కెంత పుణ్యం సంపాదించుకు రాగల్గేరో గమనించారా?" అంది.

రంగయ్యగారికి లోలోపల ఆశ్చర్యంతోపాటు, భగవద్భక్తికూడా పుట్టుకువచ్చింది. నాటినుంచీ రంగయ్య మహాభక్తుడయ్యాడు. ★

(35-వ పేజీ తరువాయి)

టిరి, మీ పేరేమి,అంతా చెప్పండి. అంతలోపల్నే, మా ఆవిడ వచ్చేస్తుంది.

దేవి: నరుడా! ఏమి నీకోరిక?

రామ: (విసుగుతో) అబ్బే! మీకు, కాస్త ఓపిక లేదూ, దేవీ?

దేవి: నరుడా! ఏమి నీకోరిక?

రామ: నేను, నరుడ్నే లే, దేవీ! కాకపోతే, రాక్షసుడ్నేమీ కాను.

దేవి: నరుడా! ఏమి నీకోరిక?

రామమూర్తి కోపంతో, పొయ్యింటివైపు తిరిగి, "ఏయ్ సరోజా! కాస్త పరుగెత్తిరావే. దేవి డెబ్బై మైళ్ల స్పీడులోవుంది. దేవి ప్రత్యక్షమైనా, నీవు ప్రత్యక్షమయ్యేది కష్టంగావుందే!" అని విసుగుతో దేవివైపు తిరుగుతాడు.

దేవి: నరుడా! ఏమి నీ కోరిక?

రామ: మీది కక్టైనోర యుంటె, ఎప్పుడో పగిలిపోను అనే విషయం తెలుసా దేవీ?

దేవి: నరుడా! ఏమి నీకోరిక?

రామ: అబ్బ! మీనాన్న,అమ్మ, మీకు ఆ మాట తప్ప మరేమీ నేర్ప లేదా?

దేవి: నరుడా! ఏమి నీ కోరిక?

రామ: అబ్బబ్బ నన్ను చంపేస్తున్నావు.

దేవి: నరుడా! ఏమి నీకోరిక?

రామ: నేను, నరుణ్ణే, తల్లీ.

దేవి: నరుడా! ఏమి నీకోరిక?

పాపం, రామమూర్తికి ఏడుపు వచ్చేస్తోంది. పెళ్ళాము రానే లేదు. ఇక తాళలేక దేవికి సాష్టాంగ ప్రణామము చేసి,

"దేవీ! తమకు, వెయ్యి నమస్కారములు. ఓ గంటసేపునుంచి నన్ను వేధింపి చేశారు. నా పెళ్లాము రానే లేదు. ఎక్కడికెళ్ళిందో ఏమో. మాకేమీ కష్టాలు లేవు. హాయిగా బ్రతుకుతున్నాం. ఇక మీరు నామీద, దయవుంచి పోయిరండి."

ఇలా అని రామమూర్తి భయంతో తలెత్తిచూచాడు. దేవి వెళ్ళిపోయింది "బతికానురా, దేవుడా!" అనుకున్నాడు.

ఫరుపుమీద పడుకొనివున్న రామమూర్తి మెలుకువవచ్చి దిగ్గున లేచి కూర్చున్నాడు: "అరె! ఇదేమి కలా? లేక దేవి ఇంకా ఇక్కడుందా?" అని కళ్ళు నులుము కొంటూ తల ఎత్తి చూచాడు. "మ్యావ్"అంటూ పిల్లి బావ పరుపు దగ్గరకు వచ్చాడు.

"ఛ! నీ తలదరగ"అంటూ లేచి పిల్లిని ఓ తన్ను తంతే ఓ మూలకు పరుగెత్తిపోయి 'గుర్'మనింది.

రామమూర్తికి కల రావడానికి కారణం వుంది. వెనుకటిరాత్రి సెకండ్ షో పాతాళభైరవి చూసి వచ్చాడు.

పాపం! దేవికి దయగలిగి ఓ మారు, రామమూర్తిని మాట్లాడించి వెళ్ళిపోయిండి. ★

రాజూ - పేదా
అనువాదం:
నండూరి రామమోహనరావు
వెల రూ 2-0-0
ఆంధ్ర గ్రంథమాల, మదరాసు.